VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

704486

విశాలాంధ్ర చందా వివరాలు

	బట్వాడాద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 5-40	రు. 6-00
3 నెలలకు	16-20	18-00
6 నెలలకు	32-40	35-00
సంవత్సరమునకు	64-80	70-00

ఆదివారంతో సహా దినపత్రిక 18 పైసలు

కండ్లకు రక్షణ కలిగించి అందమును ఇనుమడింపజేయును

దర్బారు కాటుక

తయారుచేయువారు

రాంబిరో కంపెనీ, బొంబాయి-4

దర్బారు కాటుక, తిలకం

తయారుచేయువారు.

ఏజెంట్లు: శ్రీ ఎం. శేషయ్య ట్రేడ్ ఏజన్సీస్, విజయవాడ-1. ఫోన్: 7718.

సంపుటి 24 సంచిక 111 | విజయవాడ 27—7—74 శనివారం | 4 పేజీలు 18 పైసలు

ఇవీలోకం



మేం కర్తీ చెయ్యడానికి నువ్వు తెస్తున్న నాసిరకం సూనెలో గూడా కర్తీవుంటే ఎలాగయ్యా? ఇదేం బాగాలేదు.

విద్యాసౌకర్యాలకు ఆదాయ పరిమితి పెంచే సూచన

శాసనసభలో మంత్రి శ్రీ కృష్ణారావు ప్రకటన

హైదరాబాద్, జులై 26

విద్యా సంబంధిత సౌకర్యాలు కల్పించడానికి వార్షిక ఆదాయం పరిమితిని రు. 3,600 నుంచి పెంచే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు నేడు శాసనసభకు చెప్పారు.

కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీకృష్ణకు సమాధానమిస్తూ ఈ ప్రతిపాదన ప్రభుత్వోద్యోగులకే పరిమితం కాదనీ ప్రజలందరికీ సంబంధించినదనీ అన్నారు.

జీవనవ్యయం విపరీతంగా పెరిగినందువల్ల ఆ పరిమితిని రు. 6 వేలకు పెంచాలని శ్రీ కృష్ణ కోరారు.

తన ప్రతిపాదనను ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నుంచే అమలు చేయగలదని హామీ యివ్వకపోవడం శ్రీ వి. కె. రావుకు మంత్రి చెప్పారు. అమలు సమస్య విధులపై ఆధారపడి ఉంటుందన్నారు.

శ్రీకృష్ణ అడిగిన మరో ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఇలా చెప్పారు:

"ప్రభుత్వ హయ్యర్ సెకండరీ పాఠశాలల్లో లైబ్రేరియన్లుగా డి. పి. జి. చేసియుండవలసిన 24 మంది పట్టభద్రులు యింకా తాత్కాలికోద్యోగులుగానే కొనసాగుతున్నారు. 1964-71 మధ్య వారు విధులపై ఆధారపడి ఉంటుందన్నారు.

నిక్సన్‌కు ఉద్వాసన అనివార్యమా?

వాషింగ్టన్, జులై 26

అధ్యక్షుడు నిక్సన్‌కు అభిశంసన, ఉద్వాసన అనివార్యమనీ, మహా అయితే అయన దాన్ని కొన్ని వారాలో, నెలలో వాయిదా మాత్రమే వేయగలరని వారాంతపు పార్లమెంటరీయులు అనుకొంటున్నారు.

పార్లమెంటు న్యాయవివారణ కమిటీలో నడిహేడుమంది రిపబ్లికన్లలో కనీసం ఇద్దరు డెమొక్రాట్లు అభిశంసనకు అనుకూలంగా కలిగిందారనీ, అవసరాన్ని దుర్వినియోగం చేశారనీ, నిక్సన్‌పై ఆరోపించబడింది.

వెంటనే 64 డేపులు సమర్పించబడ్డ పిటిషన్‌లు ఉత్తర్వు జేయాలని వాటర్‌గేట్ స్పెషల్ ప్రాసిక్యూటర్ లియాన్ జావోస్కీ మన్నించకోర్టును కోరారు.

అస్పత్రులుగా 81 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు

రాజమల్లు వెల్లడి

హైదరాబాద్, జులై 26

5వ ప్రణాళికలో 81 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను 50 మంచాలుండే ఆస్పత్రులుగా మారుస్తామని ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

దీనికయ్యే ఖర్చంతా కేంద్ర మే భరిస్తుందని శ్రీరామలురెడ్డికి మంత్రి చెప్పారు. ప్రస్తుత సంవత్సరంలో కోటి రూపాయల ఖర్చుతో అదనపు ఆస్పత్రులన్నీ పెంచాలన్న ప్రతిపాదన ఉందన్నారు. అయితే ఏ కేంద్రాలన్నీ పెంచాలో ఇంకా నిర్ణయించలేదన్నారు. ఏమైనప్పటికీ గిరిజన ప్రాంతాల్లో ఆస్పత్రులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు.

ప్రాథమిక వైద్య కేంద్రాలను అప్‌గ్రేడ్ చేయడానికి కావలసిన ప్రాథమికతలు అర్హతలు ముందే రూపొందించుకొన్నట్లయితే రాజకీయపు తగాదాలకు తావే కలగబుచ్చుకుందని శ్రీ కుడిపూడి ప్రభాకరరావు అన్నారు. అలాంటివేవీ జరగకుండా మంత్రి చెప్పారు.

ముందుగా ఈ ఆస్పత్రులలో ఆసరా మన్నకు గర్భిణీ స్త్రీలకు వైద్య సాయానికి సౌకర్యాలు కల్పించడానికి యత్నిస్తామన్నారు.

ప్రకాశం జిల్లా ఆస్పత్రి పడకల పెంపు

ప్రకాశం జిల్లా కేంద్ర ఆస్పత్రిలో పడకల సంఖ్య 250 కి పెంచాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు శ్రీ మందపాటి నాగిరెడ్డి (కమ్యూ) కి మంత్రి తెలిపారు. ఆస్పత్రి మరిన్ని భవన నిర్మాణం కోసం ప్రస్తుత పక్క కలెక్టర్ కార్యాలయాన్ని తీసుకోవాలా, వద్దా అన్న విషయం ఇంకా నిర్ణయించలేదన్నారు.

1974 నుంచి 1972 వరకూ ప్రస్తుత భవనం మరమ్మతుల కోసం రు. 58,900 వెచ్చించామని శ్రీ ఎ. కోటయ్య అడిగిన ప్రశ్నకు తెలిపారు. అక్కడి ఆస్పత్రిలో ప్రణాళికలో చేర్చబడకుండా ఉన్న పడకలు 30, ప్రణాళికలో చేర్చినవి 40 ఉన్నాయి. కన్ను, దంతాలు, సుఖవ్యాధులకు వైద్యసౌకర్యం చేసే నిపుణులను పంపామన్నారు.

కల్తీ నిరోధానికి సీసాల్లో సారా

ముఖ్యమంత్రి ప్రతిపాదన

హైదరాబాద్, జులై 26

సారాను కల్తీచేసే అవకాశాలను రూపుమాపేందుకు తీసుకోవలసిన చర్యలను గురించి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తోందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు శాసనసభలో చెప్పారు. వీటిలో సీసాల వాడకం కూడా ఒకటున్నది.

సికిందరాబాదు కిశోర్‌లోని ఆల్వాల్‌లో కల్తీసారా తాగి ఆరుగురు మరణించడాన్ని గురించి సర్వశ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి, వి. వి. కె. రావు, వి. రామకర్ణ, శ్రీమతి ఈశ్వరీబాయిలు అడిగిన ప్రశ్నలకు జవాబుగా మంత్రి యీ విషయాన్ని ప్రకటించారు.

ఇటీవల సూర్యాపేట, జగ్గయ్యపేట, మంగళగిరిల్లోను, యిప్పుడు అల్వార్‌లోనూ కల్తీ సారా తాగి మరణాలు సంభవించాయనీ, యీ వ్యవహారంపై ప్రభుత్వం యిక ఎంత మాత్రమూ తాత్సారం వహించదనీ, యీ విషయంలో తగిన చర్యలు తీసుకోవడమేగాక, ముఖ్యమంత్రి హామీ యిచ్చారు.

[illegible] కుటుంబాలు ఒక్కొక్కదానికి రు. 10/- లు. చెల్లించాలనికూడా శ్రీ వెంగళరావు చెప్పారు.

అంతకు ముందు కార్మిక మంత్రి ఎస్. లక్ష్మీనరసు ముఖ్యమంత్రి తరపున జవాబిస్తూ అల్వార్ ఘటనలో మృతుల సంఖ్య సరిగా ఎంతో తెలియదని చెప్పారు. సమాచారం అందగానే పరిసర గ్రామాలు అన్ని హూటా హూటిన వెళ్ళి సమాచారం సేకరించవలసిందిగా, వైద్య చికిత్స చేసేందుకు ఏర్పాట్లు జరిగినవని కార్మిక మంత్రి చెప్పారు.

ఈ జవాబువల్ల సభ్యులు తమ అసంతృప్తిని ప్రకటించగా, సమాచారం అందిన వెంటనే సవిస్తరంగా సమాధానమిస్తామని మంత్రి చెప్పారు.

ముఖ్యమంత్రి మధ్యలో కల్పించుకొని పై విధంగా సమాధానమిచ్చారు.

హరిజనులకు గృహ నిర్మాణ ముమ్మర కార్యక్రమం

కమ్యూనిస్టు నాయకుల డిమాండ్

హైదరాబాద్, జులై 26

హరిజన, యితర వెనుకబడిన తరగతులకు యిళ్ళ నిర్మాణానికై ముమ్మర కార్యక్రమాన్ని అమలుపరచవలసిందిగా ఎమర్జెన్సీ అధికారాలను కొనసాగించాలని నేడు శాసన మండలిలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ కోండ్రు నుర్బాబు, శ్రీ కనపర్తి నారాయణ డిమాండ్ చేశారు.

దానికి సాంఘిక సంక్షేమశాఖామంత్రి శ్రీదాట్లం శ్రీరామమూర్తి సమాధానమిస్తూ గ్రామీణ ప్రాంతాలకు రు. 150 లక్షలు కేటాయించినట్లు అందులో షెడ్యూల్ కులాలకు, షెడ్యూల్ తెగలకు రు. 120 లక్షలు కేటాయించినట్లు చెప్పారు.

ఇళ్ళస్థలాలకు భూమిని స్వాధీనం చేసుకోవటంలో చిక్కులు తెస్తున్నప్పటికీ వీలయినంత త్వరలో తీసుకుంటుందా? అని శ్రీ కోండ్రు నుర్బాబు ప్రశ్నించారు. ఆ విషయం పరిశీలించి చర్యలు తీసుకుంటామని మంత్రి సమాధానమిచ్చారు.

ఇళ్ళ స్థలాలను కేటాయించేటప్పుడు స్వాధీనం చేసుకోవలసిన భూములకు ప్రభుత్వ గరిష్టరేటు యిస్తుందా? అని శ్రీ నారాయణ ప్రశ్నించగా, ప్రస్తుతానికి అలాంటి ఉద్దేశంలేదని మంత్రివర్యులు చెప్పారు.

ముప్పిపాలిటీల సవరణబిల్లు

శాసనమండలి ఆమోదం

హైదరాబాద్, జులై 26

1974 ముప్పిపాలిటీల సవరణ బిల్లును నేడు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఆమోదించింది.

కమిటీలు ఎన్నికయ్యేవరకు ముప్పిపాలిటీల స్పెషలాఫీసర్లు కొనసాగించే పాత నిబంధనను యీ బిల్లు పొడిగిస్తుంది.

మొదటి, కరీంనగర్, అదనపు ముప్పిపాలిటీల 1974 కార్యక్రమాలు క్రమబద్ధం చేసేబిల్లు కూడా ఆమోదించబడింది.

కౌన్సిల్ కాల పరిమితి దాటి 6 నెలలు నిర్వహించబడినయి. మూడు ముప్పిపాలిటీల కార్యక్రమాలను క్రమబద్ధం చేసేందుకు యీ బిలు ఉద్దేశించబడింది.

న్యూఢిల్లీ, జులై 25

గంగా, కావేరీ జలగ్రిడ్ పథకమింకా పరిశీలనలోనే వుందని నేడు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ జగదీష్ జోషీ అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్ర నీటిపారుదల విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ కె. సి. పంత్ చెప్పారు.

శ్రీ మద్దుకూరి అస్తమయం

గుంటూరు, జులై 26

రాష్ట్ర కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ఒకరైన శ్రీ మద్దుకూరి చంద్రశేఖరరావు నేటి సాయంత్రం 6-50 నిముషాలకు యిక్కడ జనరల్ ఆస్పత్రిలో కన్నుమూశారు.

గుండెపోటువల్ల నెల రోజులుగా యిక్కడ చికిత్స పొందుతున్న శ్రీ మద్దుకూరి పరిస్థితి గత నాలుగు రోజులుగా న్యూమోనియావల్ల విన్నటి నుండి విషమంగా తయారైంది. అయన వయస్సు 65 సంవత్సరాలు.

అయన మృతి చెందిన సమయంలో ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, రాష్ట్ర మార్క్సిస్టుకమిటీ కార్యదర్శి శ్రీ మోటూరి హనుమంతరావు, మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీ లావు బాలగంగాధరరావు, పొన్నూరు రెడ్డి, శ్రీ మద్దుకూరి జైలు సహచరుడు, విరసం మిత్రులు శ్రీ సుబ్రహ్మణ్యంరాజు, కృష్ణా జిల్లా కమ్యూనిస్టు నాయకులు, శ్రీ మద్దుకూరి వారసుడని శ్రీ మైనేని లక్ష్మణస్వామి గుంటూరు జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు వల్లూరి గరిగా ధరరావు, కరణం రంగారావు, మందపాటి అప్పిరెడ్డి ప్రభృతులు వున్నారు.

శ్రీ మద్దుకూరికి ఆస్పత్రిలో చివరి రోజులలో సపర్యలు చేస్తున్న శ్రీమతి తాపీ రాజమ్మ, ఆయన కుమార్తెలు సుంకరి, రాణీ కూడా ఆయన వద్ద వున్నారు.

ఈ విషాదవార్త వినగానే వట్టిణం లోని కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు, సభ్యులు, సానుభూతిపరులు అయనపట్ల కొనసాగిన అవమానం చేసిన, విషాదవదనాలతో అక్కడకు చేరి తమ ప్రియ తమ నాయకునికి శ్రద్ధాంజలి పటించారు.

అయన భౌతిక కాయాన్ని ఈ రాత్రికి విజయవాడకు తరలించారు. అంతిమ యాత్ర రేపు జరుగుతుంది. భౌతిక కాయంతోపాటు ఆ కారులో శ్రీ తమ్మారెడ్డి ప్రభృతులు వున్నారు.

నీటి తీరువా రేటు ప్రకటన పొరపాటే

ముఖ్యమంత్రి ఒప్పుకోలు

హైదరాబాద్, జులై 26

తెలంగాణలో సమావేశం జరుగుతున్న సమయంలో సభకు తెలపకుండా నీటిపారుదల రేటు పెంచుతూ ఉత్తర్వు చేయడం పొరపాటేనని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు శాసనసభలో ఒప్పుకున్నారు.

ఇలాటి పొరపాటు మళ్ళీ జరగకుండా జాగ్రత్త పడతామన్నారు. కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ నిబంధన 341 కింద ఇచ్చిన నోటీసుకు సమాధానంగా మంత్రి పై విషయం చెప్పారు.

గతంలో నీళ్ళలో ఒకసారి ఇలాంటి పొరపాటు రూలింగ్ ఇచ్చిన విషయాన్ని [illegible] అయా శాఖల సెక్రటరీలే బిక్కమొహం వేస్తారన్నారు.

జులై 30, 31 న అంతర్జాతీయ పరిస్థితిపై చర్చ

రాజ్య సభలో

న్యూఢిల్లీ, జులై 26

[illegible] 30, 31 తేదీలలో రాజ్యసభలో అంతర్జాతీయ పరిస్థితి [illegible] జరుగుతుందని నేడు సభలో వెల్లడించారు.

జాతీయ వేతన విధానంపై నివేదిక

రహస్యంగా వుంచిన ప్రభుత్వ చర్యలపై రాజ్యసభలో విమర్శ

న్యూఢిల్లీ, జులై 26

జాతీయ వేతన విధానంపై సుకుమాయ్ త్యాగరథి కమిటీ యిచ్చిన తాత్కాలిక నివేదికను రహస్యంగా వుంచిన ప్రభుత్వ చర్యను నేడు రాజ్యసభలో అధికారపక్షసభ్యులు, ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు.

తాత్కాలికనివేదికను ప్రభుత్వం యింకా పరిశీలిస్తున్నదనీ, యిప్పుడు దీనిని ప్రకటించడంగూడదనీ కార్మికమంత్రి శ్రీ రఘునాథ రెడ్డి చెప్పారు. వేతన విధానంపై కాంగ్రెస్ సభ్యులు శ్రీయుత మార్గరేట్ ఆల్వా అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానంచెప్పారు.

"ఈ నివేదికను అధ్యయనం చేయడానికి కార్మిక మంత్రిత్వశాఖ ఒక విభాగాన్ని ఏర్పాటుచేసింది. మానవత్వత్వశాఖ కేంద్ర మంత్రివర్గ పరిశీలనకై ఒక వ్యవస్థను ఏర్పాటుచేశారు. దీన్ని ఇంకా పరిశీలించవలసుంది.

ఈ కమిటీ పటిలనాలాలు యేమిటని జనవరిలో సభ్యుడు అడిగాడు.

"ఈ కమిటీ నివేదిక యింకా రహస్యపత్రమే" అని రఘునాథరెడ్డి అన్నారు.

మంత్రి మహాశయా! మీ రాదీయ్, రాజ్ నారాయణ్, మధు లిమయే పాయింట్ అవ్ ఆర్డర్ [illegible]

"ఇది కమిటీ నివేదిక. యింకా రహస్య పత్రమేలా అవుతుంది" అని కాంగ్రెస్ సభ్యుడు మంత్రిశేషన్ అన్నాడు

"మామూలుగా చెప్పాలంటే ఈ కమిటీకి పరిశీలనలోనుంచి [illegible] వేతన విధానాన్ని రూపొందించడానికి ఏలాగా దోహదపడే కొన్ని సూచనలు వేతన వ్యవస్థపాన్ని అధ్యయనం చేయడానికి లేదా కమిటీ ఏర్పాటు జరిగింది" అని మంత్రి అన్నాడు.

దాన్నుబట్టి [illegible] యేమిటో సభ్యులకు తెలియకుండా కమ్యూనిస్టు సభ్యులు కూడా అడిగారు. ప్రైవేటు ముప్పిపాలు ప్రయోజనం [illegible]

ఈ సమయంలో ప్రభుత్వం అమలుపరుస్తున్న ఆర్థిక అసమానతలపైనే కాక. [illegible] సమీక్షించి [illegible] ఆలోచించాలని కమ్యూనిస్టు సభ్యుడు [illegible] అడిగాడు. ప్రైవేటు ముప్పిపాలు ప్రయోజనం [illegible]

ఆర్. టి. సి. విడిభాగాల ఉత్పత్తి సంస్థలకు ప్రోత్సాహం

చౌక్కారావు వివరణ

హైదరాబాద్, జులై 26

ఆర్. టి. సి. కొనవలసిన విడిభాగాలను ఉత్పత్తిచేసే స్థానిక సాంకేతిక సంస్థలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నామని రవాణామంత్రి శ్రీ చౌక్కారావు నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

కమ్యూనిస్టుపక్ష సభ్యుడు శ్రీ మందపాటి నాగిరెడ్డి ప్రశ్నకు జవాబు సమాధానమిస్తూ, టైరు, బాటరీలు, అయిల్ ఆతి ముఖ్యమైన విడిభాగాలను ఆర్. టి. సి. లో కొరతగా ఉందని మంత్రి అన్నారు. ఈ అవసరాలను తీర్చుటకు ఉత్పత్తి సమకూరేలా లేదేమి. మిగిన, పల్లాటి చేరు గుంటు మొదలైన కేంద్రాలైన రాగాల దిగుమతి చేసుకోవలసి వస్తుంది.

ఆయితే ప్రత్యేకావసరం దృష్ట్యా ఇదాకా సుమారు రు. 8 లక్షల విలువ దిగుమతికి ప్రభుత్వం లైసెన్స్ ఇచ్చింది. అయితే కొన్ని అనాలు కొరతవల్ల కొన్ని బస్సులకు మూల పెట్టడం అనివార్యమన్నాడు.

ఈ బోనస్ గడువు లు

రవంగళ్, గుంటూరు, ఎలూరు నుంచి బట్టబాస్ అజోనగర్‌లు ఏర్పాటు చేసే విషయం పరిశీలిస్తామని శ్రీ మంత్రి పూలి నాగిరెడ్డికి సి. రత్నం, డి. మంత్రి సమాధానం యిచ్చారని చెప్పారు.

ఇలాగ బోనస్ గడువు పెంచుకుంటూ 140 [illegible]

జనరల్ మోటార్స్‌కు అనుమతివ్వరాదని కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, జులై 26

హిందుస్తాన్ మోటార్స్‌లో జనరల్ మోటార్స్‌చే తక్కువ పెట్టుబడి కొనగోలుకు అనుమతించరాదని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

భారీ పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎ. పాయి నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం తెలిపారు. కొత్త తరహా ఉత్పత్తులకోసమే వాణిజ్య, భారీదిగుమతుల ఉత్పత్తి పరిశ్రమను క్రమబద్ధం చేయడానికి చర్యలు తీసుకున్నామని అయన శ్రీ ఎం. జి. కుంటక్కణికి చెప్పారు.

సింగరాజు లింగమూర్తి నిష్క్రమణ

హైదరాబాద్, జులై 26

ప్రముఖ తెలుగు కవులలో శ్రీ సింగరాజు లింగమూర్తి కొద్దిసేపటి క్రితం నేటి మధ్యాహ్నం యశోదా ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో మృతి చెందారు.

ఆయన వయస్సు 64 సంవత్సరాలు. ఆయన భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు. ఆయన ఎలమంచి వద్ద [illegible] రాశారు. అందులో ఇటీవలి కాలంలో "అనార్కలి-అంతర్యాలు" ఒకటి.

[illegible] స్థలాలను అభివృద్ధి చేయాలనుకున్నాం. ఇప్పటికే 60 స్థలాలు అభివృద్ధి చేశాం. ఈ 60 స్థలాలను 40 మూడ్లకు కేటాయించాలని అన్నారు.

నిక్సన్‌కు ఉద్వాసన అనివార్యమా?

వాషింగ్టన్, జులై 26

అధ్యక్షుడు నిక్సన్‌కు అభిశంసన, ఉద్వాసన అనివార్యమనీ, మహా అయితే అయన దాన్ని కొన్ని వారాలో, నెలలో వాయిదా మాత్రమే వేయగలరని వారాంతపు పార్లమెంటరీయులు అనుకొంటున్నారు.

పార్లమెంటు న్యాయవివారణ కమిటీలో నడిహేడుమంది రిపబ్లికన్లలో కనీసం ఇద్దరు డెమొక్రాట్లు అభిశంసనకు అనుకూలంగా కలిగిందారనీ, న్యాయవివారణకు అవసరం కలిగిందనీ, అనివార్యాన్ని దుర్వినియోగం చేశారనీ, నిక్సన్‌పై ఆరోపించబడింది.

వెంటనే 64 డేపులు సమర్పించబడ్డ పిటిషన్‌లు ఉత్తర్వు జేయాలని వాటర్‌గేట్ స్పెషల్ ప్రాసిక్యూటర్ లియాన్ జావోస్కీ మన్నించకోర్టును కోరారు. కోరారు.

కల్తీ నిరోధానికి సీసాల్లో సారా

ముఖ్యమంత్రి ప్రతిపాదన

హైదరాబాద్, జులై 26

సారాను కల్తీచేసే అవకాశాలను రూపుమాపేందుకు తీసుకోవలసిన చర్యలను గురించి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తోందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు శాసనసభలో చెప్పారు. వీటిలో సీసాల వాడకం కూడా ఒకటున్నది.

సికిందరాబాదు కిశోర్‌లోని ఆల్వాల్‌లో కల్తీసారా తాగి ఆరుగురు మరణించడాన్ని గురించి సర్వశ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి, వి. వి. కె. రావు, వి. రామకర్ణ, శ్రీమతి ఈశ్వరీబాయిలు అడిగిన ప్రశ్నలకు జవాబుగా మంత్రి యీ విషయాన్ని ప్రకటించారు.

ఇటీవల సూర్యాపేట, జగ్గయ్యపేట, మంగళగిరిల్లోను, యిప్పుడు అల్వార్‌లోనూ కల్తీ సారా తాగి మరణాలు సంభవించాయనీ, యీ వ్యవహారంపై ప్రభుత్వం యిక ఎంత మాత్రమూ తాత్సారం వహించదనీ, యీ విషయంలో తగిన చర్యలు తీసుకోవడమేగాక, ముఖ్యమంత్రి హామీ యిచ్చారు.

[illegible] కుటుంబాలు ఒక్కొక్కదానికి రు. 10/- లు. చెల్లించాలనికూడా శ్రీ వెంగళరావు చెప్పారు.

అంతకు ముందు కార్మిక మంత్రి ఎస్. లక్ష్మీనరసు ముఖ్యమంత్రి తరపున జవాబిస్తూ అల్వార్ ఘటనలో మృతుల సంఖ్య సరిగా ఎంతో తెలియదని చెప్పారు. సమాచారం అందగానే పరిసర గ్రామాలు అన్ని హూటా హూటిన వెళ్ళి సమాచారం సేకరించవలసిందిగా, వైద్య చికిత్స చేసేందుకు ఏర్పాట్లు జరిగినవని కార్మిక మంత్రి చెప్పారు.

ఈ జవాబువల్ల సభ్యులు తమ అసంతృప్తిని ప్రకటించగా, సమాచారం అందిన వెంటనే సవిస్తరంగా సమాధానమిస్తామని మంత్రి చెప్పారు.

ముఖ్యమంత్రి మధ్యలో కల్పించుకొని పై విధంగా సమాధానమిచ్చారు.

ఆర్థిక పొదుపు చర్యగా శాసనమండలి రద్దు

శాసనసభలో శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ డిమాండ్

హైదరాబాద్, జులై 26

రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పొదుపు చర్యగా శాసనమండలి రద్దును ప్రతిపాదన చేయాలని ప్రభుత్వపక్షనాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ నేడు శాసనసభలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

దేశంలోని అనేక రాష్ట్రాల్లో శాసన మండలులను రద్దుచేయాలని, కొన్ని రాష్ట్రాలలో ప్రభుత్వ వ్యయానికి శాసనసభలో మెజారిటీ వున్నప్పటికీ శాసనమండలిలో మైనారిటీ వర్గపు చేయి అమోదం ఆలస్యం కావటం జరిగింపని ఉదాహరణగా శ్రీ శ్రీకృష్ణ సవరించారు.

పదిహేనవ యంత్రాంగం, రాజీనామాలు, సమాధాన, పాత సంబంధ శాఖ, యూరికాం లలో సహా పదిహేను శాఖల బడ్జెట్లు అమోదం రెండు రోజుల క్రిందటే శ్రీ శ్రీకృష్ణ ముగిస్తూ పై సూచన చేశారు.

సాక్షి కాలం నాడే అంటంలాగే పిండు కాని పుట్టు ఖర్చుకై గమ్మడు కమిషనుగా మారి ఎర్రగడ్డకు కమగుణంగా రద్దు చేయాలని అయన అన్నారు.

కాంగ్రెస్ ప్రతిపక్ష విధానాలను కనీసంగా అనుసరించిన వ్యక్తికి మంత్రిపదవులో నియమించారని, కర్ణాటకలో విధానాలను స్వతంత్రులే సవరించి పెంచుకోవలసిందని శ్రీ శ్రీకృష్ణ అన్నారు.

మంత్రుల సభ్యులు గురించిన ప్రస్తావిస్తూ వారి జీతభత్యాలను సంతకపరచి పెర్కొన్నారు. ఆర్థిక కొనసాగలేదన్నారు.

శాసనసభ సభ్యుల కమిటీ, శాసనసభ్యుల కనీస నిర్వహణకు తక్కువకాదని దీన కాలం అనుకుంటే వరిచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. కొత్తగా నిర్మించి సమస్యలను అర్థం చేసుకొని వారి వత్తిడిని తగ్గించే ప్రయత్నాలు చెయ్యాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి కేవలం 80 రాష్ట్రాలకు అమ రాష్ట్రపు పద్దతిలో ఆలోచించి పార్టీ స్థానం తగ్గించాలని ఒక్కొక్క పార్టీకు ఇవ్వడం మూసుకు మారిగా వుండకుండా చూడాలని ఆయన సమర్థించారు.

రెవిన్యూబోర్డు రద్దుకై డిమాండ్

1957 లోనే అర్థిక పొదుపు కమిటీ రెవిన్యూ బోర్డును రద్దుచేయాలని సూచించింది. బ్రిటిష్ కాలంనాటి ఈ సరిహద్దుల విధానాన్ని వెంటనే రద్దుచేయాలని 68 లో మరల ఆర్థిక పొదుపు కమిటీ సూచించిందన్నారు.

రైతులు చెల్లించే శిస్తులకు గ్రామాధికారులు యిచ్చే రసీదులాంటి రసీదులను ఏర్పాటుచేసి ప్రభుత్వం చిల్లర వసూళ్ళు లాగా మరి చేస్తున్నదని సమర్థించారు.

జిల్లా కలెక్టర్ల పూర్వపు అధికారాలను తగ్గించడానికి ప్రయత్నించాలని, మంత్రి ప్రాతినిధ్యపక్షి రెవిన్యూశాఖ చర్యలు చేస్తున్నారని విమర్శించారు.

ఉద్యోగస్తుల ప్రమోషన్ విషయంలో ప్రధాన కొలమానాలు పాటించి పర్యవేక్షణ సమగుణంగా పదోన్నతి విధానం ప్రాయోజ్యత [illegible]

దొంగ డబ్బు వెలికి తీతకు సత్వరచర్యలు

శాసనమండలిలో అనధికార తీర్మానం

హైదరాబాద్, జులై 26

దొంగడబ్బును వెలికితీయడానికి దొంగనోట్ల నమూనాన్ని రూపొందించడానికి కేంద్రప్రభుత్వానికి సూచనలు పంపాలని కోరుతూ కమ్యూనిస్టు పక్షనాయకులు శ్రీ వై. బి. కృష్ణారావు నేడు శాసనమండలిలో తీర్మానం ప్రతిపాదించారు.

ఆయన ప్రతిపాదించిన అనధికార తీర్మానాన్ని సభ తిరస్కరించింది.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కె. ఎస్. పద్మేంద్ర తీర్మానంపై ప్రసంగిస్తూ ప్రభుత్వ విధానాలను విమర్శించారు.

ప్రభుత్వం దొంగ డబ్బును వెలికితీసే చర్యలు చేపట్టడానికి బదులుగా నోట్ల ముద్రణం నిరోధం పేరుతో నిష్ఫల ఆదాయం, చెత్తసంగల వారిపై వాడికి పూనుకుంటున్నదని తరలు ఇలా విపరీతంగా పెరిగిపోడానికి ప్రధాన కారణం దొంగ డబ్బే అనీ, దొంగ డబ్బు మొత్తం సామాజిక వాణిజ్యరంగాన్ని కలుషితం చేస్తున్నదని అయన విమర్శించారు.

శ్రీయుతులు తంగవేలాయుధం, రంగారెడ్డి, ఎల్. ఎస్. రాజు, రామప్రియాంగం, తర్వాత పాల్గొంటూ ప్రభుత్వం దొంగడబ్బును వెలికితీయడానికి బదులుగా దానిని ప్రోత్సహిస్తున్నదని విమర్శించారు.

కరెన్సీ ముద్రణలో కూడా ప్రభుత్వం "మిశ్రమ ఆర్థిక" విధానాన్ని అవలంబిస్తున్నదా అన్న అనుమానం వస్తున్నదని శ్రీ ఎల్. ఎస్. రాజు అన్నారు.

ప్రభుత్వ అధికారులు కూడా కొంత మంది పాయిడ్ న్యూస్‌లతో సంబంధపడుతున్నారని సభ్యులు సభ్యులు విమర్శించారు.

సభా నాయకులు శ్రీ కృష్ణ మూర్తి నాయుడు చర్చకు సమాధానమిస్తూ ప్రభుత్వం కూడా దొంగ డబ్బును నిరోధించాలనే అనుకుంటున్నదనీ అయితే అడుగుకోసం ప్రత్యేకంగా తీర్మానం పెట్టవలసిన అవసరం లేదని చెప్పారు.

తర్వాత తీర్మానాన్ని ఓటింగ్‌కు పెట్టగా అనుకూలంగా 18 మంది ప్రతికూలంగా 20 మంది ఓటు చేయడంతో తీర్మానం తిరస్కరించబడింది.

లోక్‌సభలో కలకత్తా యువకుని అరెస్టు

న్యూఢిల్లీ, జులై 26

18 బంగాలీ కత్తితో దాడిచేశాడని నేడు లోక్‌సభలో ప్రకటించిన ఒక యువకుణ్ణి భద్రతాసిబ్బంది నేడు అరెస్టు చేసింది.

అయన వయస్సు 25 సంవత్సరాలు. కలకత్తాకు చెందినవాడు.

నోషలిస్టు నాయకుడు నరేంద్రమోహన్ ప్రసంగం గ్యాలరీ పాసు అయన పంపాడు.

ఏదైనా వస్తువులు లోపలికి తీసుకెళుతున్నావా అని అక్కడి సిబ్బంది అడిగారు. ఏమీ లేదని అతడు చెప్పాడు. అక్కడి అయిన్నోడా చేశారు. తరువాత తనిఖీ జరిగింది.

అరెస్టు అరెస్టు చేసిన అనంతరం "ఇన్‌క్విలాబ్ జిందాబాద్" "ఈ ప్రభుత్వాన్ని నాశనం చేయండి" అని కేకలు వేశాడు.

రెవిన్యూబోర్డు రద్దుకై డిమాండ్

1957 లోనే అర్థిక పొదుపు కమిటీ రెవిన్యూ బోర్డును రద్దుచేయాలని సూచించింది. బ్రిటిష్ కాలంనాటి ఈ సరిహద్దుల విధానాన్ని వెంటనే రద్దుచేయాలని 68 లో మరల అర్థిక పొదుపు కమిటీ సూచించిందన్నారు.

రైతులు చెల్లించే శిస్తులకు గ్రామాధికారులు యిచ్చే రసీదులాంటి రసీదులను ఏర్పాటుచేసి ప్రభుత్వం చిల్లర వసూళ్ళు లాగా మరి చేస్తున్నదని సమర్థించారు.

జ

విశాలాంధ్ర

1974 జులై 27 శనివారం

చర్విత చర్వణం

అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభ చర్చకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ సమాధానం యిస్తూ ఎప్పటియారగా నే అనేక వాగ్దానాలు చేశారు.

అందులో ముఖ్యంగా ప్రజల నిత్యజీవితావసర వస్తువులను ఇతోధికంగా ఉత్పత్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. సమర్థవంతమైన ప్రభుత్వ పంపిణీ విధానాన్ని చేబడతామని అన్నారు.

సరిగా ఈ రెండు విషయాలలోనే ప్రభుత్వం వాగ్దానాలపై వాగ్దానాలు చేయడంతప్ప వాటిని అమలుజేయడం లేదు.

నిత్య జీవితావసర సరకుల ఉత్పత్తి కాకపోవటం, పెట్టుబడి బారీ వర్గాలు నుందగింపజేసి కృత్రిమ కొరతను కల్పించి ధరలను పెంచి అధిక లాభాలు తీస్తున్నారు. అందుకు ఉదాహరణలు ఎన్నైనా చెప్పవచ్చు. స్టాండర్డ్ బ్రాండ్ ఉత్పత్తిని పెంచడానికి జట్టుల మిల్లు యజమానులు సిద్ధపడ్డారని స్వయంగా ప్రధాన మంత్రి ఒప్పుకున్నారు. అదే విధంగా డాల్డా ఉత్పత్తి కావాలని ఆ ఫ్యాక్టరీల యజమానులు కుంటుపడుతున్న విషయం విదితమే. ఇదే విధంగా సబ్బులు, సిమెంటు వగైరా ఈ విధంగా ఉత్పత్తి నమ్మె చేస్తున్న యజమానులను ప్రభుత్వం ఏమి చేస్తుంది? వారి పరిశ్రమలు లాంగి వశపరచి ఈసరకులన్నింటికీ ధరలు పెంచుతున్న దేకాని మూసివేసిన ఫ్యాక్టరీలను తెరిపించడానికిగాని లేక నిర్దేశిత ఉత్పత్తి ప్రమాణం మేరకు ఉత్పత్తిని పెంచేటట్లు చేయడంలోగాని ప్రభుత్వం ఏమీ చేయలేకపోతోంది. నమ్మె చేసినందుకు కార్మికులను శిక్షించడానికి దూకుడుగా ముందుకు వస్తున్నదే కాని "ఉత్పత్తి నమ్మె" చేస్తున్న స్వార్థపర వర్గాలపై అంతరంగిక భద్రతా చట్టం, తదితర చట్టాలను అమలుజరపడం లేదు.

ఇక ప్రభుత్వ పంపిణీ వ్యవస్థను పటిష్టం చేస్తానన్న మాట నీటి మూటగా ఉన్నదేకాని అందులో యీ మన్మాత్రం చిత్తశుద్ధి గోచరించడంలేదు.

గోధుమ టోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకున్నామని అరకొరచర్యలు తీసుకున్నాము. ఈ స్వాములు, వ్యాపారుల వద్దికి లొంగి తెల్లబెండా ఎత్తారు. వేదు లక్షల టన్నుల గోధుమలు ప్రైవేటు వ్యాపారుల చేజిక్కాయి. వారు ధరలు పెంచివేశారు. ప్రభుత్వం కళ్ళప్పగించి చూస్తూ ప్రజలను అధికక్రయ లాభార్జనపరులకు బలిచేస్తున్నదేకాని రంగంలోకి దిగి ఆ గోధుమనంతా వశపరచుకోవానికి ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందించడానికి ముందుకు రాలేదు.

ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకుంటామని 1969 బొంబాయి కాంగ్రెస్ మహాసభలో చేసిన వాగ్దానాన్ని యింతవరకు నెరవేర్చకుండా ఇప్పుడు లోక్‌సభలో ప్రధాన మంత్రి ప్రభుత్వ పంపిణీ వ్యవస్థను పటిష్ఠవంతం చేస్తానని చెబితే ప్రజలు ఎలా నమ్మగలుగుతారు? గోధుమ, బియ్యం సంగతి ఇలాఉండగా మిగిలిన నిత్యజీవితావసర సరకులు, నూనెలు, పప్పులు, పంచదార మొదలైనవాటి టోకు వర్తకం స్వాధీనపరచుకోకుండా వాటిని ప్రజలకు సక్రమ ధరలకు ప్రభుత్వం ఎలా అందించ గల్గుతుంది?

ప్రైవేటు రంగం చేతులనుండి పంపిణీ వ్యవస్థను స్వాధీనపరచుకోనిదే ఈ కబుర్లు వలన పరిస్థితులు ఎంతమాత్రం మారవు. ధరలు పెరగక మానవు. దొంగ వ్యాపారం, దొంగ నిల్వలు కొనసాగక మానవు.

దొంగ వ్యాపారులను, అక్రమ నిల్వదారులను సామాజికంగా బహిష్కరించవలసి దిగా ప్రధాన మంత్రి ప్రజలకు చెబుతున్న "హితవు" అధిక ధరలతో చాలీచాలని జీతాలతో కడుపులు సరిగా నిండక కోటానుకోట్ల పేద, మధ్యతరగతి ప్రజలను వేళాకోళం చేసినట్లుగా ఉంది. ప్రజల ఆహారాన్ని పిల్లల నాలడబ్బాలను, రహస్య గోడౌన్లలో దాచివేసిన వారిని సాంఘికంగా బహిష్కరించవలసి కాదు. ఆ గోడౌన్లను బద్దలుకొట్టి ఆ దొంగ సరకును బైటకి తీయండని ప్రధాన మంత్రి ప్రజలకు నెప్పాలి. అందుకు ప్రభుత్వ యంత్రాంగాన్నంతా ప్రయోగించాలి.

వేతనాలను, అధికధరల అలవెన్సులను స్తంభింపజేసిన చర్యను ప్రధాని సమర్థించుకున్నారు. ఈ సందర్భంలో కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీ ఇంద్రజిత్ గుప్తా అడిగిన ప్రశ్నకు ప్రధాని సమర్థవంతమైన సమాధానం ఇవ్వలేకపోయారు. నిత్యజీవితావసర సరకులు, ఆహారధాన్యాలను ప్రభుత్వం ప్రజలకు చౌకగా సరఫరా చేస్తే శ్రామికవర్గం అధిక వేతనాలు, అధిక డి.ఎ.లు కోసం పట్టుబట్టబోదని శ్రీ ఇంద్రజిత్ గుప్తా అన్నప్పుడు ప్రభుత్వం అందుకు ప్రయత్నిస్తుందని అన్నారేకాని ఆ విధంగా పంపిణీ బాధ్యత వహిస్తున్నామని నిర్దిష్టంగా ప్రకటించలేదు.

కనుక భత్యం పెంచితే ధరలు పెరుగుతాయన్న తమ సిద్ధాంతాన్ని ప్రధాని మళ్ళీ వల్లించారు. జాతీయం చేసిన బ్యాంకుల రుణాలు ఎందుకు అదుపులేకుండా పోయాయో ప్రధాని చెప్పలేదు.

ఒక్క సారిగా వ్యవసాయ, పారిశ్రామిక రంగాలపై పెట్టుబడిదారీ, భూస్వాముల వర్గాల పట్టును తొలగించే మౌలికమైన చర్యలు ప్రభుత్వం ఎంత మాత్రం సంసిద్ధం కాకుండా, ఆచరణలో అందుకు ఖచ్చితమైన కార్యవిధానాన్ని అవలంబించకుండా చర్విత చర్వణమైన వాగ్దానాలవల్ల ఒరిగేదేమీ లేదు.

శాసన మండలిలో సభా హక్కుల తీర్మానం

నీటి తీరువా రేటు పెంపుపై

హైదరాబాదు, జులై 25

నీటి తీరువా రేట్లు పెంచు సమస్యపై నేడు శాసనమండలిలో అన్ని ప్రతిపక్షాలకు చెందిన నాయకులు సభా హక్కుల తీర్మానాన్ని ప్రతిపాదించారు.

నేడు జీరో అవర్‌లో ఈ విషయాన్ని సభాధ్యక్షుని దృష్టికి శ్రీ పై. వి. కృష్ణారావు తెచ్చారు. ఈ తీర్మానాన్ని అమోదించవలసిందిగా ఆయన కోరారు.

ముఖ్యమంత్రితో తర్చించిన అనంతరం యీ తీర్మానాన్ని ఆమోదించడం జరుగుతుందని సభాధ్యక్షులు చెప్పారు.

కల్తీసారా ఘటన

శాసనమండలిలో ప్రస్తావన

హైదరాబాద్, జులై 25

హైదరాబాదు నగరంలో కల్తీసారా త్రాగి ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు వచ్చిన వార్తను శాసనమండలిలో జనసంఘ సభ్యులు శ్రీ యుత్తాలాయణ ప్రస్తావించారు.

అధికారుల సమాచారం ప్రకారం కల్తీసారా త్రాగి ముగ్గురు మరణించినట్లు జనాన్ని బయిందుకు ఎంబంధించిన మంత్రి ప్రకటన చేయాలని కోరారు.

కల్తీసారా మరణాలు నిరంతరం జరగడం వల్ల శ్రీ వి. పి. రామారావారి ఆధ్వర్యాన్ని ప్రకటిస్తూ, ప్రభుత్వం తీసుకుంటున్నదని చెప్పుతున్న చర్యలు పూర్తిగా నిలకడైనవని చెప్పండుకు ఇంది నిరర్థకమవుతున్నాయి.

ఇటువంటి ఘటనలు సంభవించి ప్రభుత్వం తీసుకున్న చర్యలు పూర్తి వివరాలను సభకు సమర్పించాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ ఉద్యోగుల యూనియన్

ఆఫీసు బేరర్లు

విజయవాడ, జులై 24

విజయవాడ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ యిటీవల ఇక్కడ శ్రీ కె. పాల్ దేవరాజ్ అధ్యక్షతన సమావేశమై నూతన ఆఫీసు బేరర్లను ఎన్నుకొన్నది.

అధ్యక్షులుగా శ్రీ జి. వెంకట్రామయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ జి. నరసింహారావు, శ్రీ జి. యస్. ఆర్. కృష్ణయ్య, కార్యదర్శిగా శ్రీ పై. కృష్ణమూర్తి, అర్గనైజింగ్ కార్యదర్శిగా శ్రీ కె. నారాయణమూర్తి, సహాయ కార్యదర్శులుగా శ్రీ యం. వీరభద్రరావు, శ్రీ పై. రామచంద్రరావు, కోశాధికారిగా శ్రీ టి. శేషగిరిరావులు ఎన్నికయ్యారు.

నెల్లిమర్ల కాలువల్లో మృతుల సంఖ్య పెరుగుదల

విశాఖపట్నం, జులై 25

ఈనెల 10వ తేదీన నెల్లిమర్ల జూట్ మిల్లు వద్ద పోలీసు కాల్పులలో గాయపడిన ఒక వ్యక్తి నేడిక్కడ మృతిచెందడంతో మొత్తం మృతుల సంఖ్య 5కు పెరిగింది.

రైతులకు ఎరువుల కార్డులు అందనిస్థితి

విశాఖపట్నం, జులై 23

నిజామాబాద్‌లో గ్రామ స్థాయివరకు రసాయన ఎరువుల కార్డులు పంపిణీలు, గ్రామాధికార్ల సహాయ నిరాకరణ మూలంగా అవి అందకపోగా గ్రామాలలో రైతాంగానికి సంబంధించిన కాలేదని అయితే గ్రామాధికారులు అధికారులకు తప్పుడు చెప్పి రైతులకు జారీ అయిన పెర్మిట్లు, వారికి వర్తించు పంపిణీ చేసేందుకై ప్రభుత్వమే ఏర్పాటు తీసుకోవలసుతున్నాయని పేర్కొన్న అధికార వర్గాలు తెలియజేశాయి.

జిల్లాలో 10 వేల టన్నుల నైట్రోజన్ ఎరువులు అవసరం కాగా, 6 వేల టన్నులు మాత్రం కేటాయించబడ్డాయి. కాని కేటాయించిన ఎరువులలో 50 శాతం మాత్రమే యింతవరకు అందాయి.

అంత పెద్ద ఎత్తున ఎరువుల కొరత ఉన్న దృష్ట్యా, ఎకరానికి 100 కిలోల నైట్రోజన్ ఎరువులే చెయ్యవలసిందిగా వ్యవసాయ శాఖ చెప్పినప్పటికీ, కేవలం 20, 30 కిలోలు మాత్రమే అందజేయబడుతోంది.

నిజామాబాద్‌లో సరఫరా అవుతున్న సంపన్నులు వర్గాలు తమవద్దనుండు, రైతాంగం వద్దకు చేరవలసిన ఎరువులను తమ గోదాములలో నిలువ చేసుకుని, కృత్రిమ కొరత సృష్టించి, ధరలు పెంచి అధిక లాభాలు గడిస్తున్నారని తెలియవస్తోంది.

ఏలూరులో పదర్శన

ఏలూరు, జులై 24

ఆంధ్రప్రదేశ్ పెడికేర్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక వైద్య ఉద్యోగులు ఈ దినం ఉదయం ప్రభుత్వ అనుమతి ప్రధాన ద్వారంవద్ద ప్రదర్శన జరిపి అనర్హక్యాంగంపున్న సమస్యలను పరిష్కారం చేయడానికి ప్రభుత్వాధికారులు శ్రద్ధవహించడంలేదని, అందుకై నిరసన తెలియచేస్తున్నామని నినాదాలు చేశారు.

'ఇస్కో' స్వాధీన కాలపరిమితి పొడిగింపు

న్యూఢిల్లీ, జులై 25

ఇండియన్ బర్నర్ అండ్ స్టీల్ కంపెనీ స్వాధీనాన్ని మరొక మూడు సంవత్సరాల పొడిగింపుకు అనుమతి కోరుతూ నేడు రాజ్యసభలో ఉక్కుగనులశాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవ్యా నిర్ణయాన్ని ప్రవేశపెట్టారు.

రాష్ట్రపతి జారీచేసిన ఆర్డినెన్సు స్థానే ఈ బిల్లు ప్రవేశపెట్టబడింది.

1972 జులైలో రెండు సంవత్సరాల కాల పరిమితితో ప్రభుత్వం ఈ కంపెనీని స్వాధీనం చేసుకొన్నది.

కరవులపట్టిలో 40మంది నిర్బంధం

అనంతపురం, జులై 25

అనంతపురంజిల్లా హిందూపురం తాలూకా కరవుపట్టి గ్రామానికి చెందిన సుగలీంపై స్థానిక భూస్వాముల గూండాలు యీ నెల 20 వ తారీఖు జరిపిన సంగతి పత్రికా పాఠకులకు తెలిసినదే. ఆ సందర్భంగా భూస్వాములకు చెందిన 40 మంది వ్యక్తులను నిర్బంధంలోకి తీసుకున్నట్లు పోలీసు మూలం పేర్కొంటోంది. ఈ సమాచారం పత్రికలకు తెలియజేశారు. ఈ సమాచారాన్ని వ్యక్తపరచిన వ్యక్తి ఎవరు? ఎక్కడ? అని అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేదు. తమకు అందిన సమాచారాన్నిబట్టి ఎన్నికల సందర్భంగా కపాడియా సోదరులు కాంగ్రెస్ వార్డుకి సిద్ధ మౌతున్నారు ముద్ర వేస్తున్నట్లు తెలుస్తున్నదని అన్నారు. తనకు అందిన సమాచారాన్నిబట్టి ఎన్నికల సందర్భంగా కపాడియా సోదరులు కాంగ్రెస్ వార్డుకి సిద్ధ మౌతున్నారు ముద్ర వేస్తున్నట్లు తెలుస్తున్నదని అన్నారు.

అనంతపురంలో హరిజన సమావేశ

అనంతపురం, జులై 24

అనంతపురంలో హరిజనాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 28 వ తేదీన ఉదయం 10 గంటలకు హరిజన సమావేశం జరుగుతుంది. ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రి శ్రీ కె. యస్. సంజీవయ్య, పార్లమెంటు సభ్యులు శ్రీ అనుగులాల్, కోశాధికారి, శ్రీ కె. సుబ్బరాయుడు, శ్రీ కె. రెడ్డెప్పా శ్రీయుతులు వి. పి. వెంకటేశ్వరులు, యం. పార్థసారథి, న్యాయవాది మీనయ్య, ఎ. పి. రంగమూర్తి ఎన్నికయ్యారు.

ఎన్నికలు శ్రీ యం. రామకృష్ణారావు (కోఆపరేటివ్ సొసైటీస్) ఆధ్వర్యంలో జరుగుతాయి.

అళ్ళగడ్డ తాలూకాలో లోపభూయిష్టమైన ఎరువుల పంపిణీ

అళ్ళగడ్డ, జులై 21

కర్నూలు జిల్లా అళ్ళగడ్డ తాలూకాలో వున్న మూడు డిపో స్టోర్లలో రైతులకు అందాల్సిన ఎరువులు అక్రమంగా బాహిరంగపరుస్తున్నారు. సంబంధిత యం. డి. (అగ్రికల్చరల్) తాలూకా అధికారులు పండి పంటకం బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్నారు. తమ్మా రికార్డులమీద వున్న నిల్వలకు వాస్తవానికి వ్యత్యాసం తీసుకోకుండా, వి. యస్. డి. రికార్డు అయితట్టు మేరకు ఎరువులు పంపకాలకు ప్రాంతవారీగా తీసుకొని, గ్రామ కోటాలు నిర్ణయించినామని అధికారులు చెప్పుతున్నారు. దీనివల్ల గ్రామ అయితట్టు కొంత ఉన్న, కొంత మంది రైతులకు ఎరువులు దొరకక పంటలు పోయే ప్రమాదముంది. వలుకుపడ్డ రైతులు కొందరు గ్రామ కరణాలతో వినాయి రసీదులు బ్రాయించుకొని అదికంగా ఎరువులు వర్తిట్లు పొందడం జరుగుతుంది. దీనివల్ల ఆ గ్రామ కోటా మించిపోవటం, వ్యయంగా అర్హత గల రైతులకు అసలు ఎరువులు దొరకక పోవటం జరుగుతోంది. మారాడి రైతులకు మూడు యూరియా కి.జి. (26 x 11) సంచుల ఎరువు లేదా అందుకు తగిన ప్రమాణంలో యితర రకాల ఎరువులకు వర్తిట్లు యిస్తున్నారు.

కొంతమంది డీలర్లు ఎరువులను కొత్త రేట్లకు విక్రయించడం, అప్పుడు 1 కేజి పాకలలో తక్కువచేయడం, కండిషన్డ్ పోటీగా పెట్టడం జరుగుతూవుంది. ఈ అక్రమాలను అరికట్టవలసిన సమర్థవంతమైన ప్రభుత్వయంత్రాంగ లేకపోవడంవల్ల, రైతులు వాటికి బలికావడం జరుగుతోంది. ప్రభుత్వం సరఫరాచేసే ఎరువులు రైతులు అవసరాలను తీర్చడంలేదు. తమకు రైతాంగం తరిగి బ్లాక్‌మార్కెటుపై ఆధారపడవలసివస్తోంది. (వి. సం.)

ఆదివారపుపేట జనేత సొసైటి ఎన్నికలు

నుమ్మిడివరం, జులై 18

ఆదివారపుపేట శ్రీ శివదాలయోగి మహారాజ్ జనేత సొసైటి నూతన పాలకవర్గానికి ఎన్నికలు జూలై 29 వ తేదీన ఏకగ్రీవంగా జరిగాయి. శ్రీ యు. యు. అల్లూరి కాలా కార్యులు అధ్యక్షులుగాను, నూలి సత్తిరాజు ఉపాధ్యక్షులుగాను, దిరస సుబ్బారావు అల్లూరి పుల్లయ్య, మాడా భద్రయ్య, గొడి బాబయ్య, అలిశెట్టి రామారావు డైరెక్టర్లుగాను ఎన్నికైనారు.

ఆదివారపుపేట జనేత సొసైటి ప్రస్తుతం 125 మంది సభ్యులతో పనిచేస్తోంది. ఎన్నికల కార్యక్రమాన్ని శ్రీ వి. వెంకట్రావు (కోఆపరేటివ్ సబ్‌రిజిస్ట్రారు) నిర్వహించారు.

పాదిలి తాలూకా యువజన మహాసభ

పాదిలి, జులై 19

ప్రకాశం జిల్లా పాదిలి తాలూకా యువజన మహాసభ యీనెల 11వ తేదీ పాదిలిలో జరిగింది. తాలూకా వ్యాప్తంగా 120 మంది ప్రతినిధులు హాజరయ్యారు. జిల్లా యువ మహిళా కార్యకర్త కుమారి కె. రత్నకుమారి ప్రారంభోపన్యాసం చేశారు. మహాసభకు శ్రీయుతులు జి. బ్రహ్మం, పి. కోటయ్య, యస్. కోటేశ్వరరావు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. పాదిలి పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ యస్. కాశిరెడ్డి సహకారం ప్రారంభించారు. రాష్ట్ర అధ్యక్షులు నాయకులు శ్రీ పై. పురుషోత్తం, తాలూకా ఉపాధ్యాయనాయకులు శ్రీ యస్. మీరా మహాసభలో తమ సందేశాలిచ్చారు. జిల్లా యువజన నాయకులు శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి, పై. వి. శంకరరావు, పి. నారాయణరావు, యం. సి. పెంకటేశ్వర్లు ఉపన్యసించారు. శ్రీ యస్. వి. నారాయణరెడ్డి ప్రవేశపెట్టిన కార్యక్రమాలు, తీర్మానాలు సర్వసమ్మతంగా ఆమోదించబడింది. సభ్యత్వమే నాగార్జునసాగర్ సిటిని మెట్టాలాకాల తండజేయాలని, కృష్ణా నీళ్ళను క్రింద తాలూకాలోని గ్రామాలకు మళ్ళించి పరిష్కారం చేయాలని, పాదిలిలో కాలేజీ స్థాపించాలని మహాసభ తీర్మానించింది. శ్రీయుతులు యస్. వి. నారాయణరెడ్డి అధ్యక్షులుగా, యస్. కోటేశ్వరరావు ఉపాధ్యక్షులుగా, పి. కోటయ్య ప్రధాన కార్యదర్శిగా, జి. బ్రహ్మం సహాయ కార్యదర్శులుగా, మరో 15 మందితో నూతన కార్యవర్గాన్ని మహాసభ ఎన్నుకొంది.

జూపాడు రులకు జరిమానా

విజయవాడ, జులై 25

24 మంది జూపాడులకు నాల్గవ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ శ్రీ యం. వి. సుబ్బారెడ్డి నేడు 2,750 జరిమానా విధించారు.

సర్కిల్ యస్ఐ ఇన్స్పెక్టర్ శ్రీ సం. వెంకటేశ్వరరెడ్డి జూపాడులపై తెచ్చిన కేసులవాదనలు చేశారు. జూపాడులపై దాడి జరిపిన సందర్భంలో రు. 2,900 నగదు స్వాధీనం చేసుకున్నారు.

పార్టీ మెంటు ప్రశ్నోత్తరాలు

యురేనియం దొంగరవాణా

న్యూఢిల్లీ, జులై 25

ఇటీవల కలకత్తాలో స్వాధీనంచేసుకొన్న 'పాండవదార్జాంపు'రేడియోధార్మిక పరీక్ష జరపగా బాటరీ పేర్కొనబడినంతగా యురేనియం ఉన్నట్లు నేడు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో హోం వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ రాందిలాసింగ్ తెలియజేశారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెప్పుతూ ఏజెంటులో స్వాధీనం చేసుకొన్న 'పనుపురంగుపొడి'లో కూడా కొంత మేరకు యురేనియం వున్నట్లు తెలిందని తెలిపారు.

దీనిపై పోలీసులు సి.బి.ఐ కి దర్యాప్తు జరపమని కోరినట్లు అయన తెలిపారు.

బెల్జాలో రాకపోకలు ప్రమాదకరంగా జరిపిన పోలీసులు ఇంగారంతాను యురేనియం సంబంధించిన పత్రాలుకాని దొరకలేదని తెలిపారు.

వెంట్రుక ఎక్స్‌రే, రేడియో, విధానాలు సమయోచితంగా గోడా జరిపాయని తెలిపారు.

ఒక పోలీసు కానిస్టేబుల్‌ను, జనాభా పరిశీలకుల సముదాయిక తెలిపిన మరో ఇద్దరిని అరెస్టు చేసినట్లు తెలిపారు.

కలకత్తాలో జూన్ 26 వ దేదీ 5 గురిని అరెస్టు చేసినట్లు, ఆ తర్వాత మరో ముగ్గురిని ఎర్పాసు బెంగాల్ పోలీసులు నిర్బంధం లోనికి తీసుకొన్నారని తెలిపారు.

ఆవిరి శక్తితో నడిచే నౌకలు

ఆవిరి శక్తితో నడిచే బాణిజ్య నౌకలు, నౌకా సరకుల రవాణా చేసిన నౌకలు ప్రవేశపెట్టే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడు లోక్‌సభలో రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం తెలియజేశారు.

అయితే ప్రస్తుతం క్షేమం దృష్ట్యా వివరాలను తెలియచేయడానికి అయన నిరాకరించారు.

మరొక ప్రశ్నకు సమాధానంగా నౌకాదళాన్ని పటిష్టపరచడాన్ని పేర్కొంటే విషయం పరిశీలనలో వుందని తెల్పారు.

యుద్ధ నౌకలు, సబ్‌మెరైన్ల విషయంలో వివిధ రకాలను దేశంలో నిర్మించడాన్ని పోత్సహించడం ప్రభుత్వ విధానమని తెల్పారు.

రక్షణ అవసరాల్లో దేశం స్వయం సమృద్ధిగా వుండాలి అన్నారు.

జాతీయ రహదారుల పెంపుదల

దేశంలోని అన్ని జాతీయ రహదారులను రెండువరుసల అంతకుమించి విస్తరించాలని, ఒక మార్గంలో రాకపోకలకు యిబ్బందిపడకుండా ప్రత్యామ్నాయంగా రెండో మార్గాన్ని వినియోగించుకొనే అవకాశం కల్పించాలని ప్రభుత్వం నిన్న లోక్‌సభలో నేడు రాష్ట్రసభలో నోరోజువాణాశాఖ మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి తెలియజేశారు.

రోడ్డు అభివృద్ధికి ఎక్కువ విధులను కేటాయించడానికి తమ మంత్రిత్వ శాఖ అన్ని చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు.

మధ్యప్రదేశ్‌లోని రోరీ నూర్ వద్ద జాతీయ రహదారిపైవున్న ధాంజరీ వంతెన దెబ్బతినడంతో రాకపోకలు నిలిచిపోయిన విషయమై శ్రీ క్యామరీ లాల్‌గుప్తా మరో సమయంలో ప్రవేశపెట్టిన సామాన్య ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి సమాధానం తెలుపుతూ ఆ వంతెనను బాగుచేయడంగాని లేక కొత్త వంతెన కట్టడంగాని జరుగుతుందని తెలిపారు.

విజయవాడలో నిషేధాజ్ఞలు

విజయవాడ, జులై 25

పోలీసు చట్టం సెక్షన్ 30 క్రింద 10 రోజులపాటు నిషేధాజ్ఞలను విధిస్తూ డి. ఎస్. పి. శ్రీ వి. రామచంద్రుడు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిషేధాజ్ఞలు ఆగస్టు 6 వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి ఆగస్టు 6 వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు అమలులో ఉంటాయి. దరోగింపులు జరపవలసివచ్చినా ముందుగా అనుమతి పొందాలి.

కర్నూలుజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం

కర్నూలు, జులై 19

కర్నూలు కమ్యూనిస్టుపార్టీ జిల్లా సమితి సమావేశం శ్రీ యస్. యం. భాషా అధ్యక్షతన జూన్ 30 వ తేదీన జరిగింది. జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ పై. నరసింహారెడ్డి జాతీయ, అంతర్జాతీయ రాజకీయ పరిస్థితులపై రిపోర్టు యిచ్చారు. అంతకుముందు సంఘం నరసింహారెడ్డి మరణానికి సంతాపం తెలిపారు.

భారత కమ్యూనిస్టుపార్టి ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్రపుల్లారెడ్డి "ఆర్గనైజర్ అండ్ లెనిన్" జయంతిపై రాసిన వ్యాసాలను చదివి వినిపించడం జరిగింది. ఈ సమావేశానికి శ్రీ పి. మాకిరెడ్డి హాజరై యువజన సంఘం ప్రాధాన్యత వివరించారు.

అనంతరం శ్రీయుతులు పంచాగుల సత్యనారాయణ అధ్యక్షులుగా, అనిమిరెడ్డి సీతారామమూర్తి ఉపాధ్యక్షులుగా, సంగంపల్లి జాతీయులు కార్యదర్శిగా, లాలం వెంకటరమణ, సహాయ కార్యదర్శిగా, పంచాగుల మారిదాసు కోశాధికారిగా, మరో 9 మంది సభ్యులతో గ్రామ శాఖను ఎన్నుకున్నారు.

ప్రకాశంజిల్లా కలెక్టర్‌కు మెమోరాండం

కనిగిరి, జులై 18

ప్రకాశంజిల్లా కలెక్టర్ వారు 14 వ తేదీన కనిగిరి పెట్టిన సందర్శనంలో తాలూకా కమ్యూనిస్టు సమితికి పట్టణ పార్టీ సమితికి చెందిన ప్రైవేటు యూనియన్లకు చెందిన 200 మందితో తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ సయ్యద్ హనీఫ్ అయిన్ను కలుసుకొని ఒక మెమరాండం సమర్పించారు దానిలో ఈ క్రింది అంశాలు వున్నాయి.

కనిగిరిపట్టణ జనాభా 18 వేలు. పట్టణం లోని ప్రతి కుటుంబానికి రోజుకోసారి త్రాగునీరు సరఫరా చేయాలని, పాదిలిలో కాలేజీ స్థాపించాలని మహాసభ తీర్మానించింది. శ్రీయుతులు యస్. వి. నారాయణరెడ్డి అధ్యక్షులుగా, యస్. కోటేశ్వరరావు ఉపాధ్యక్షులుగా, పి. కోటయ్య ప్రధాన కార్యదర్శిగా, జి. బ్రహ్మం సహాయ కార్యదర్శులుగా, మరో 15 మందితో నూతన కార్యవర్గాన్ని మహాసభ ఎన్నుకొంది.

తిమ్మాపురం ఫిర్కా వ్యవసాయ కార్మిక సంఘ సమావేశం

కావేరి, జులై 21

కొయ్యగూడెం తాలూకా తిమ్మాపురం ఫిర్కా వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తల సమావేశం తిమ్మాపురంలో జులై 10 వ తేదీన జరిగింది. 7 గ్రామాలనుండి 80 మంది పాల్గొన్నారు. ప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ భూపతి వెంకటనర్సయ్య సభలో ప్రసంగిస్తూ కూలిరేట్లు పెంచడం కోరుతు, దళిత సెటిలుమెంటులు నిర్మాణకరంగాను, పోడుకోరిన కొరకు వ్యవసాయ కార్మికులు సమర్థంగా పోరాడాలని చెప్పారు.

గ్రామాలనుండి వచ్చిన ప్రతినిధులు తమ తమ గ్రామాలలో వున్న కూలిరేట్లు, కూలికి దయపడిన పరిస్థితులను వివరించారు. అనంతరం ఈ దిగువ తీర్మానాలు ఆమోదించారు.

1. కనీస కూలి రోజుకు రు. 7.10 రూపాయలుగా నిర్ణయిస్తూ ప్రభుత్వం కనీస వేతనం నిర్ణయించాలి.

పిర్కాలో యిప్పుడిస్తున్న కూలిరేట్లను దృష్టిలో వుంచుకొని గ్రామాలలో కూలిరేట్లు 6/- రూపాయలు కూలిరేట్లు పెంచుకొనుటకు పోరాడాలని, రైతాంగం వద్దకు రాయబారాలు వెళ్ళాలని నిర్ణయించడమైంది.

తిమ్మాపురం, కూలిపను, ముఖ్యంగా హరిజనులను సమర్థిస్తే పి. వి. రావు, స్థానిక భూస్వాములు కూలిరేట్లను, పన్నుల రేట్లను తగ్గించి వారి పరిస్థితిని మెరుగుపరచాలని తీర్మానించారు. తిమ్మాపురం కూలిలకు అన్ని విధాల సహకారం చేయాలని, వారి సమస్యల సంపూర్ణం ప్రకటిస్తూ తీర్మానించారు.

గ్రామాలలో వెంటనే పాఠశాలలు పెట్టాలి.

పెదగోపతిలో రైతుపై దాడి

అమ్మం, జులై 20

అమ్మం తాలూకా పెదగోపతి గ్రామానికి చెందిన శ్రీ రత్నా పాపయ్య అనే రైతు యీ నెల 6, వ తేదీన పనులు పొలానికి వెళ్ళి వస్తుండగా, నడి ఇంటాలో వట్టుకొని రత్నా వెంకయ్య మొదలైన కొందరు స్థానిక కాంగ్రెస్ ముఖంకు చెందినవారు కర్రలతో దాడిచేసి విపరీతంగా కొట్టారు. ప్రమాదకర పరిస్థితిలో శ్రీ పాపయ్యను అమ్మం ఆస్పత్రిలో చేర్చారు. తమిళేళ్ళ పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ (కేసు దర్యాప్తు జరుపుతున్నారు. ఇంత వరకు ఎవరినీ అరెస్టు చేయలేదు.

పాపయ్య గ్రామంలో మంచి రైతుగా చెబుతున్నారు. ఆయనపై జరిగిన అమానుష దాడిని గ్రామ ప్రజలు ఖండిస్తున్నారు. (వి. సం.)

బయ్యవరంలో యువజన సంఘం స్థాపన

అమ్మవరం, జులై 19

విశాఖపట్నంజిల్లా, నర్సీపట్నం తాలూకా అయ్యవరంలో యువకుల సమావేశం జూన్ 28వ తేదీన జరిగింది. జిల్లాకమ్యూనిస్టుసమితి సభ్యులు శ్రీ కోనాపల్లి నారాయణమూర్తి, తాలూకా యువజన నాయకులు శ్రీ పై. మాకిరెడ్డి హాజరై యువజన సంఘం ప్రాధాన్యత వివరించారు.

అనంతరం శ్రీయుతులు పంచాగుల సత్యనారాయణ అధ్యక్షులుగా, అనిమిరెడ్డి సీతారామమూర్తి ఉపాధ్యక్షులుగా, సంగంపల్లి జాతీయులు కార్యదర్శిగా, లాలం వెంకటరమణ, సహాయ కార్యదర్శిగా, పంచాగుల సూరిదాసు కోశాధికారిగా, మరో 9 మంది సభ్యులతో గ్రామ శాఖను ఎన్నుకున్నారు.

ఇథియోపియా సహకార అర్బన్ బ్యాంకు ఎన్నికలు

ఇథియోపియా, జులై 2

ఇథియోపియా ఇథియోపియా అర్బన్ సహకార బ్యాంకు తొలి ఎన్నికలు ఇటీవల జరిగాయి.

అధ్యక్షులు శ్రీ కట్టూరి లక్ష్మీనరసింహం ఉపాధ్యక్షులు: శ్రీ అయ్యలసోమయాజులు, కోశాధికారి, శ్రీ తి. సుబ్బారావు శ్రీ కె. రెడ్డెప్పా శ్రీయుతులు వి. లక్ష్మీనారాయణ యం. పార్థసారథి, న్యాయవాది మీనయ్య, ఎ. పి. రంగమూర్తి ఎన్నికయ్యారు.

ఎన్నికలు శ్రీ యం. రామకృష్ణారావు (కోఆపరేటివ్ సొసైటీస్) ఆధ్వర్యంలో జరుగుతాయి.

ప్రపంచ వార్తలు

బూరెంకోమాల్క్విన్ (మెక్సికో సిటీ) జులై 26

మెక్

నిత్యజీవితావసర వస్తువుల ఉత్పత్తి పెంపుకు చర్యలు

లోక్‌సభలో ప్రధాని వెల్లడి

న్యూఢిల్లీ, జులై 26

ముఖతరకం, మధ్యతరకం వస్త్రాల ఉత్పత్తి పెంపు, సమర్థవంతమైన ప్రభుత్వ పంపిణీ విధానం రేషనింగ్, విద్యుత్ రంగాలలో లోపాలు తొలగింపు, నిమింబు, ఉక్కు వంటి అదనపు ముడిసరుకుల వినియోగంలో క్రమశిక్షణతో వీటి నిత్యజీవితావసర వస్తువుల ఉత్పత్తి పెంపుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేడు లోక్‌సభలో తెలియజేశారు.

అవిశ్వాస తీర్మానంపై మూడురోజుల పాటు జరిగిన చర్చకు శ్రీమతి గాంధీ సమాధానం చెప్పుతూ ఆహారధాన్యాల ఉత్పత్తిని పెంచడానికి చర్యలు తీసుకోవలసిందే కాక, దేశంలో లభ్యంకాకుండే వాటికి తోడుగా తగిన నష్టపోయిన ఆహారధాన్యాలను దిగుమతి చేసుకొనేందుకు పిల్లల్లు చేశామని చెప్పారు.

ద్రవ్యోల్బణాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకున్న, తీసుకోవలసిన చర్యలను వివరిస్తూ పై విధంగా తెలిపారు.

అయితే ఏ మాత్రం ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోనున్నదీ, ప్రధాని తెలియజేయలేదు. ఈ విషయాన్ని వెల్లడించి నట్లయితే, అది కట్టా వ్యాపారులు వినియోగించుకోగలరని ఆమె తెలిపారు.

